# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 16 నవంబర్ 2025




### ఘనంగా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

## జన్మదిన వేడుకలు

**కరీంనగర్, నవంబర్ 15(నినాదం):** కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి,వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుదీర్ఘ రాజకీయ నాయకుడిగా పలు శాఖలకు మంత్రిగా కొనసాగుతూ నిరంతరం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకులు తుమ్మల నాగేశ్వర్ రావు అని కొనియాడారు. వారు మున్ముందు కూడా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,లాయక్,దండి రవీందర్,అబ్దుల్ రహమాన్, షబానా మహమ్మద్, అస్థాపురం రమేష్,నాగుల సతీష్,మిరాజ్,మాసుం ఖాన్, ఆంజనేయులు,భారీ,బషీర్,ఖలీల్,నదీమ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### మునిసిపల్ కమిషనర్ ఎండి అయాజ్


**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట మునిసిపాలిటి పరిది లోని ప్లయ్ ఓవర్ బిడ్జ్ క్రింది ఇరు వైపులా షాపు యజమానులు ప్రజలకు, వహన దారులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా షాపు యజ మానులు రోడ్డు పైకి అక్రమించారాడు అక్రమించిన వారి పై కఠిన చర్యలు తప్పవు . కమీషనర్ మొహమ్మద్ అయాజ్ బ్రిడ్జ్ క్రింద ఇరు వైపులా షాపులను బ్రిడ్జ్ క్రింద పర్యవేక్షించినారు. మునిసిపల్ ఇంజనీర్ కు, సానిటరీ ఇనస్పెక్టర్, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి షాపు యజమానులు ప్రజలకు, వహనదారులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా మున్సిపల్ సిబ్బం ది రోజు పర్యవేక్షణ చెయ్యాలి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్ , సదానందం, టిపిబిఓ దీపిక , టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాధవ్, రామరాజుతో పాటు పారిశుధ్య జవానులు పలువురు పాల్గొన్నారు.



## వజ్ర కృష్ణమూర్తి ఆత్మ శివైక్యం చెందాలి

### కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్

**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వజ్రా కృష్ణమూర్తి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ శనివారం పరమర్శించారు. కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వజ్రా కృష్ణమూర్తి మృతి బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. తనతో పాటు తోటి సర్పంచ్ గా కలిసి పనిచేసిన కాలాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదరసండే సమ్మారావు, గుండెకారి మధు,జోడు కుమార్, యోగా గురువు మత్స్యగిరి నరహరి సురేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు

**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధి ఆరోగ్య ఉప కేంద్రం టు పరిధిలో దుర్గ కాలనీ అంగన్వాడి సెంటర్లో జరుగుతున్న యూనివర్సల్ ఇమ్యునైజేషన్ (యుఐపి)ప్రోగ్రాం ను శనివారం హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు సందర్శించి వ్యాక్సి నేషన్ జరుగుతున్న తీరును రికార్డులను పరిశీలించడం తో పాటు వ్యాక్సినేషన్ కోసం వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు వ్యాక్సినేషన్ వేసుకోవడం వలన జరిగే జరిగే లాభాలు వ్యాక్సిన్ షెడ్యూల్ ప్రకారం సరైన సమ యంలో వేసుకోవడం వలన పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి అనారోగ్యం దరిచేరకుండా ఉంటుందని పిల్లల తల్లిదండ్రులకు సూచిం చారు, అలాగే అంగన్వాడీ కేంద్రంలోని సామ్,మామ్ చిల్డ్రన్ ని పరిశీలించి వయసుకు తగ్గ బరువు,ఎత్తు ఉండేలా చూసుకోవాలని మంచి పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి కేంద్రం టీచర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ మహొన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,ఏఎన్ఎం లు మంజుల, రజిత అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ట్రాలీ బోల్తా..

## వ్యవసాయ కూలీలకు గాయాలు

### ప్రమాద బాధితులను పరామర్శించిన ప్రణవ్





**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** జమ్మికుంట మండలంలోని తనుగుల క్రాస్ రోడ్డు వద్ద ఆటో ట్రాలీ బోల్తా పడటంతో వ్యవసాయ కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామం నుండి జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామానికి పత్తి ఏరడానికి ఆటో ట్రాలీలో 25 మంది కూలీలు వెళ్తుండగా అతివేగంగా డ్రైవర్ నడపడం వల్ల ప్రమాదవశాత్తు బోల్తా పడటంతో పలువురికి గాయాలయ్యాయి. నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. పరిమితికి మించి ఆటో ట్రాలీలో ఎక్కువమందిని ఎక్కించడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. పొట్ట కోటి కోసం తమ గ్రామాన్ని వదిలి వేరే గ్రామాలకు పరిమితికి మించి ట్రాలీలలో ప్రయాణం చేస్తున్న కూలీల పరిస్థితి దారుణంగా తయారైంది. గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగి ప్రాణాలు పైన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అధికలోడుతో ఇలా ప్రయాణికులను తీసుకు వెళ్ళకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ప్రమాద బాధితులను పరామర్శించిన ప్రణవ్..**

తనుగుల గ్రామంలోని మూల మలుపు వద్ద వీణవంక మండలం ఏలుబాక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న ట్రాలీ బోల్తా పడి గాయాలపాలై పట్టణంలోని వరుణ్ సాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు. అనంతరం వారితో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి దొంత రమేష్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



### ఈనెల 17 నుండి సీసీఐ పత్తి కొనుగోలు

## నిలిపివేత

**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** భారత పత్తి సంస్థ ఎల్ -1 ఎల్-2 పేరిట జిన్నింగ్ మిల్లులను, స్లాట్ బుకింగ్ పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున వెంటనే వాటిని నిలిపివేయాలని జిన్నింగ్ మిల్లుల లో ఒకే విధానం తీసుకురావాలని స్లాట్ బుకింగ్ విధానాన్ని ఎత్తివేయాలని రాష్ట్ర జిన్నింగ్ మిల్లులు అసోసియేషన్ వినతిపత్రాలు అందజేయడం జరిగింది. నాటి నుండి నేటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో జన్నింగ్ మిల్లుల వద్ద సోమవారం నుండి సిసిఐ కొనుగోళ్లతో పాటు ప్రైవేటు కొనుగోలను నిలిపి వేస్తున్నామని మార్కెట్ చైర్ పర్సన్ తో పాటు కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు. రైతులు మార్కెట్ యార్డుకు పత్తిని తీసుకు రావద్దని కాపాస్ కిసాన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకోకూడదని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కోరారు.



### మహాత్మా గాంధీ ఆశయ సాధనకు

## యువత ముందుకు రావాలి

### ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం, నవంబర్ 15(నినాదం):** మహాత్మ గాంధీ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వందేమాతరంఏ150 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ మరియు గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ 1,156 విగ్రహాల ప్రదర్శన మరియు 156 చరకాల ప్రదర్శన నిర్వహించి , ఖమ్మం జిల్లా కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలను సత్కరించారు . అలాగే భారతదేశ స్వతంత్రం మరియు వందేమాతర గీతం విశిష్టతను తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..నేటి యువకులే రేపటి పౌరులు అని, భారతదేశానికి అతి శక్తివంతమైన యువశక్తి ఉందని అన్నారు . యువత సరైన మార్గంలో మహాత్మా గాంధీ సూచించిన విధంగా సత్యం న్యాయం ధర్మం పాటిస్తూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నేత తుమ్మల యుగంధర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి , మహిళా సభ్యురాలు శ్రీ లక్ష్మీ , గాంధీ సంస్థల చైర్మన్ దున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్ , ఆర్గనైజేషన్ సెక్రటరీ మెరుగు మధు , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ , పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్ , వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ , సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ , యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అప్సర్ , స్టేట్ సెక్రటరీ మదన్మోహన్ , ప్రచారం కమిటీ చైర్మన్ మాజిద్ ఖాన్ , గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక , ఉపాధ్యక్షులు వెరమా రెడ్డి , సంతోష్ రెడ్డి , అడ్వైజర్ దయాకర్ రెడ్డి , అనిపర్తి శ్రీకాంత్ , రాజ్ కుమార్ , షేక్ ఖలీల్ , మోత్కూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## బ్లూబెల్స్ స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, నవంబర్ 15(నినాదం):** హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ స్కూల్ లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కరస్పాండెంట్ జంగ సునీత మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉ పాధ్యాయులుగా వ్యవహరించి తరగతులకు బోధించారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పదనాన్ని ఈ అనుభవం ద్వారా గ్రహించామని విద్యార్థులు తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిర్వహణ సభ్యులు పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతమైంది.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఈ వారం మొత్తం పిక్నిక్ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు లిటిల్ పార్క్‌లో పిక్నిక్‌లో పాల్గొన్నారు. నర్సరీ నుండి 1వ తరగతి వరకు చిన్నారులు జింకల పార్క్ సందర్శించారు. సోమవారం 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు పిక్నిక్ ఉండనున్నట్లు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లల సృజనాత్మకత, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి పర్యటనలు, అనుభవాత్మక కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. అందరూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని పిల్లలను ఉత్సాహపరిచారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు.

### రైతులకు బోనస్ ఇవ్వకుండా

## మోసం చేస్తున్న ప్రభుత్వం

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు..**

**రైతులకు రబి పంట బోనస్ వెంటనే ఇవ్వాలి**



**జమ్మికుంట, నవంబర్ 15 (నినాదం):** రైతులు పండించిన ప్రతి గింజను (వడ్లను) రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత రబీ సీజన్ లో రైతుల వద్ద వడ్లను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు బోనస్ ఇవ్వకుండ రైతులను మోసం చేసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. మళ్ళీ రబీ సీజన్ ప్రారంభం అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి బోనస్ డబ్బుల గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని సంపత్ రావు మండిపడ్డారు. బహిరంగ మార్కెట్ లో ఎక్కువ ధర వున్నప్పటికీ 500 రూపాయల బోనస్ వస్తుందని చెప్పి రైతులు ప్రభుత్వానికి అమ్ముకున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని సంపత్ రావు తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పి 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని, రైతులకు సరైన సమయంలో ఎరువులను సరఫరా చేయడంలో విఫలమయ్యారని చురకంటించారు రైతు ప్రభుత్వం మాది అని చెప్పుకునే రేవంత్ రెడ్డి వీటిపైన స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. రైతు ప్రభుత్వం అంటే రైతులను మోసం చేయడమేనా అని సంపత్ రావు ప్రశ్నించారు.వెంటనే గత రబీ పంటకు సంబంధించిన బోనస్ డబ్బులను రైతులకు ఇవ్వాలని,లేనట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని సంపత్ రావు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# నేడు హైదరాబాద్‌లో బీసీ న్యాయ సాధన దీక్ష



**కరీంనగర్, నవంబర్ 15(నినాదం)**

రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలని,ఈ నెల 16న బి.సి న్యాయ సాధన దీక్షా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్దంగా రాజ్యంగబద్దంగా కల్పించాలని, పార్టీలపరంగా ఎట్టి పరిస్థితుల్లో అంగికరించబోమని డిమాండ్ చేస్తూ, ఈ నెల 16న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద న్యాయ సాధన దీక్షా జరపాలని నిర్ణయించారు. ఈ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించాయి. రెండు రోజులలో ఎన్నికలు జరిపే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇలాంటి సందర్భంలో ఎట్టి పరిస్థితిలో చట్టబద్దంగానే ఎన్నికలు జరపాలని కోరారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, తెలంగాణ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. అదే విధంగా రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్దత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, బీహార్ రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. ఉద్యమాలు చేయలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు .

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున చివరకు సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు.

ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపు

స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాలలో, నియోజకవర్గ కేంద్రాలలో బీసీ సంఘాలు, కుల సంఘాలు ప్రజాసంఘాలతో సమావేశం జరిపి కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. అన్ని పట్టణాల, జిల్లాలల, మండలాల కేంద్రాల్లో నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఆదివారం, తెలంగాణ
16 నవంబర్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


## 55వ డివిజన్లో సమస్యలు పరిష్కరించండి

### డిప్యూటీ కమిషనర్‌కు సిపిఐ(ఎం) వినతి



**ఖమ్మం, నవంబర్ 15(నినాదం):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 55వ డివిజన్ వేణుగోపాల్ నగర్ 1 మరియు బ్యాంక్ కాలనీలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని శనివారం సిపిఐ(ఎం) బృందం ఖమ్మం నగర డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) ఖానాపురం హవేలి కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ 55 డివిజన్లో వేణుగోపాల్ నగర్ లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, వేణుగోపాల్ నగర్ రోడ్లో వెంటనే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డుకు అడ్డుగా ఉన్న హెచ్ టి కరెంటు పోల్ తొలగించాలని, డ్రైనేజీ కనెక్టివిటీ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని డ్రైనేజీ ప్యాచ్ వర్కు పూర్తి చేయాలని, బ్యాంక్ కాలనీ పరిధిలో కరెంటు తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు వెంటనే తొలగించాలని, మున్సిపాలిటీ వాటర్ లో నలకలు, చిన్న చిన్న పురుగులు వస్తున్నాయని పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని, మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ కాలనీలో రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించడం లేదని ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుందని అన్నారు. వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, మండల నాయకులు గాలి వెంకటాద్రి, దంతాల నరసింహారావు, బొగ్గరపు పాపారావు, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిహార్ ప్రజలు ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక విజయం అందించారు

### పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్



**పాలేరు నవంబర్.15.( నినాదం):** బీహార్ లో రౌడీయిజాన్ని గుండాయిజాన్ని తిరస్కరించి ఎన్డీయే ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధికి పట్టం గట్టారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో.నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం ద్వారా జరుగుతున్న పురోగతి ఇకపైనా కొనసాగించాలని నిశ్చయించుకున్నారు. అందుకే ఎన్డీయేకు బంపర్ మెజారిటీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు కానీ, కాంగ్రెస్ మాత్రం ప్రతి ఓటమికి ఎన్నికల కమిషన్‌ను దోషిగా చూపించే చౌకబారు రాజకీయాల్లోనే మిగిలిపోయింది. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్‌తో చీకటి ఒప్పందాలు, కోట్ల రూపాయలు డబ్బులు పంపిణీ చేసినందుకే కాంగ్రెస్ గెలిచింది.ఎలక్షన్ కమిషన్‌పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు సమాధానం చెప్పాలి. ప్రజా సమస్యలపై, కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతుంది. తెలంగాణలో బీజేపీ ప్రభంజనం వస్తోంది. మేము వెనక్కి తగ్గం, రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లాలో జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహా ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి సహకారంతో వారి సూచనలతో పని చేస్తామని ఖమ్మంలో బీజేపీ శక్తిని ఎవరూ ఆపలేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపుతామని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ శ్రేణుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యం అని జిల్లా ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని కర్రు కాల్చే వార్త పెడతారని అన్నారు.

## శ్రీనివాస్ కుటుంబానికి అండగా నిలవాలి

### బీఎస్పీ నాయకుడు పచ్చిమట్ల రవీందర్ గౌడ్



**భీమదేవరపల్లి నవంబర్ 15 (నినాదం):** భీమదేవరపల్లి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బసవేని శ్రీనివాస్ ఇటీవల మంగళపల్లి స్టేజి వద్ద టిప్పర్ వాహనం ఢీకొనడంతో దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. పేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ మరణంతో వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి జారిపోయింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజ్ నిర్మాణ పనుల కోసం బైరన్ చెరువు వద్ద గుట్ట మట్టి తవ్వకం జరుగుతోంది. ఆ మట్టిని నేషనల్ హైవే ప్రభుత్వ పనుల కోసం కాంట్రాక్టర్ తరలించే సమయంలో ఈ ప్రమాదం సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనపై బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ స్పందిస్తూ, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో పాటు నేషనల్ హైవే కాంట్రాక్టర్ పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడం తో పాటు, రూ.50 లక్షలు తక్షణ పరిహారంగా ఇవ్వాలని ఆయన కోరారు. న్యాయం జరగనిపక్షంలో, బీఎస్పీ పార్టీ పక్షాన నిరంతరం పోరాడతామని రవీందర్ గౌడ్ హెచ్చరించారు. టిప్పర్ డ్రైవర్లపై కాంట్రాక్టర్లు అధిక వేళలు పనిచేయాలని ఒత్తిడి చేయడం, నిద్రాహారాలు లేకుండా డ్రైవింగ్ చేయించడం వంటి కారణాల వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు హనుమంతు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్



**కొడంగల్,నవంబర్ 1 (నినాదం):** కొడంగల్ పట్టణం లని ప్రభుత్వ డీగ్రీ కళాశాల కు ఐఎస్ ఓ సర్టిఫికెట్ అందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా”బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ ప్రతినిధి శివయ్య శనివారం కళాశాలన సందర్శించి వివిధ వసతులు, భోధన, పరిపాలన, ప్రయోగశాలల్లో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను భౌతికంగా పరిశీలించారని, అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కు 2025-26 సంవత్సరానికి గాను ఐ. ఎస్. ఓ 21001:2018 నాణ్యతా ప్రమాణ పత్రాన్ని అందజేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, ఎన్. ఎస్. ఎస్, ఇ గవర్నెన్స్, విద్యార్థి కేంద్ర మరియు నైపుణ్య ఆధారిత విద్య, అనుభవజ్ఞు లైన భోధన సిబ్బందితో మారుమూల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని అభిప్రాయపడ్డారు. తనిఖీ సభ్యులు సూచించిన సూచనలను పాటించి కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ. క్యూ. ఎ. సి. కోఆర్డినేటర్ టి. రాంబాబు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా

### ముదిరాజ్ మహాసభ వాల్ పోస్టర్ కరపత్రాల ఆవిష్కరణ

### ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

### తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటేష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 15 (నినాదం):** మొదటిసారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో 2014 నవంబర్ 21న ప్రపంచమత్స్యకారుల దినోత్సవం అవిర్భవించిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నూకం వెంకటేష్ అన్నారు. తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్,ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు డాక్టర్ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ప్రాంగణంలో జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్ మరియు కరపత్రాలు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూకం వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన సంఘం తెలంగాణ ముదిరాజ్ మహాసభ అన్నారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు.గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు .అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రతి గ్రామంలో పట్టణంలో జిల్లా కేంద్రం, రాష్ట్ర కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగరవేయడం మరియు ర్యాలీలు సంబరాలతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. కోకాపేటలో ముదిరాజ్ భవనం కోసం 300 కోట్ల విలువైన 5 ఎకరాల స్థలం మరియు 5 కోట్ల రూపాయలు మండలం, జిల్లా కేంద్రాల్లో, నియోజక వర్గ స్థాయిలో ముదిరాజ్ భవనాల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయింపు, సిద్దిపేటలో ఏసి ఫంక్షన్ హాల్ కట్టించడం జరిగిందని తెలిపారు. ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఏ కు మార్చే ప్రక్రియలో భాగంగా గత రాష్ట్ర ప్రభుత్వం బి.సి.కమీషన్ సుప్రీంకోర్టుకు సానుకూల నోటు పంపించడం జరిగిందని బి.సి. కమిషన్ ద్వారా బిసి.ఏ మార్చే కార్యక్రమాన్ని పూర్తి చేయమని, ఆదేశాలు పొందడం జరిగిందని అన్నారు. మత్స్యకారులకు 1000 కోట్ల బడ్జెట్ 75శాతం సబ్సిడితో వివిధ పథకాలకు అందించడం జరిగిందని తెలిపారు. మహిళా మత్స్య కార్మికులకు రివాల్వింగ్ ఫండ్ 7కోట్ల50లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ లకు ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా 42శాతం విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని పెరిగే రిజర్వేషన్లలో ముదిరాజులకు మా జనాభాకు తగ్గట్లు మా మాట ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ముదిరాజ్ అభివృద్ధి కోసం మీరు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు కాని దానికి 50 కోట్లు మాత్రమే కేటాయించారని మా సంఖ్య పరంగా కూడా ఆలోచించి 1000 కోట్ల నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు మసీకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవోలు మహేష్, ముదిరాజ్ మహాసభ యూత్ జిల్లా అధ్యక్షులు చందు ముదిరాజ్, మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ఆవుల ఈశ్వర్,కొండారెడ్డిపల్లి వెంకటయ్య, క్యాసారపు వెంకటయ్య, బాల్ చందర్, కోడుపర్తి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లెల్ల మత్స సహకార సంఘం అధ్యక్షులు జంగయ్య, నాయకులు లక్ష్మణ్, తవిటి నరసింహ, ఎర్రమోని శివ, చెన్నకేశవులు గోపి, సాయి, గణేష్, నాగ,బాలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు.. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



### • సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

**కల్వకుర్తి, నవంబర్ 15 (నినాదం) :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా మహాసభలు సిఐటియు జిల్లా నాయకులు శివరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఇస్తున్నటువంటి గౌరవ వేతనం 2000 వారికి వచ్చే బిల్లులు వారి అకౌంట్లో ఎప్పుడు పడుతాయో, ఎన్ని నెలలకు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ఏ పార్టీ అధికారంలో వచ్చినప్పటికి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి ఇస్తున్న బిల్లులు సరిపోవటం లేదని అన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం ఇచ్చిన వంట పాత్రలు అదేవిధంగా గ్యాస్ సిలిండర్ సబ్సిడీకి ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని వడ్డీ లేని రుణాలు సబ్సిడీ గ్యాస్ పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లించాలని అనేకసార్లు అనేక రూపాల్లో ధర్నాలు చేస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం కూడా మరి సమస్యను పట్టించుకోకుండా పెడచెవిని పెట్టాయన్నారు.గత రెండు సంవత్సరాల క్రితం 15 రోజులు విధులు బహిష్కరించి సమ్మె చేసిన సందర్భంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెలకు పదివేల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్న దాని ఊసే ఎత్తటం లేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు నెలకు పదివేలు వేతనం ఇవ్వాలని సంవత్సరానికి రెండు జతలు దుస్తులు, పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ సబ్సిడీ గ్యాస్, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తెలిపారు. ఈనెల 17, 18 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల రాష్ట్ర మహాసభ జరగబోతుందని ఆ మహాసభలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలపై చర్చించి రాబోయే రోజుల్లో వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఆందోళన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలస్వామి, సిఐటియు నాయకులు విజయ్ గౌడ్, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా నాయకురాలు నిర్మల, శాంతమ్మ, స్రవంతి, చంద్రకళ,జహీదా యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అలంకారాలకు నిలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వరుడు

**అల్వాల్, నవంబర్ 15 (నినాదం):** అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నుదుటన ధరించే తిరుణామాన్ని అద్భుతంగా అలంకరించుకొని శనివారం భక్తులను అనుగ్రహించారు. ఈ మధ్యనే ఆలయంలో కొలువుతీరిన సాలగ్రామ నారాయణుడు, ఉగ్ర నరసింహ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అద్భుత అలంకరణలో దర్శనమిస్తున్న స్వామివార్లను చుట్టూ పక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వేంచేసి స్వామివారిని దర్శించుకున్నారని, వారికి ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఆలయంలోని ఉపాలయంలో కొలువున్న



సంకట విమోచన ఆంజనేయ స్వామి వారికి వడమాల సేవ నిర్వహించిన ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ



చార్యులు.ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నేడు బీసీల న్యాయసాధన దీక్షను విజయవంతం చేయండి

**మిర్యాలగూడ, నవంబర్ 15( నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో మరియు విద్యా ఉద్యోగాలలో బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బీసీల న్యాయ సాధన దీక్ష నిర్వహించడం జరుగుతుందని మిర్యాలగూడ బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు శనివారం బీసీ భవన్లో ఆయన మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వాలు అడుగులు వేయడం లేదని ఆయన అన్నారు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన అన్నారు. నేడు మిర్యాలగూడ లో జరిగే న్యాయ సాధన దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు బీసీల సహాయాన్ని పరీక్షిస్తే మాత్రం పార్టీలు ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన




హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. దాసరాజు జయరాజ్, జక్క నాగేశ్వరరావు, పట్టేటి రమేష్, బోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధే తమ ధ్యేయం

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవంబర్ 15( నినాదం) :** మచ్చ బొల్లారం డివిజన్ అభివృద్ధి తమ ధ్యేయమని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ పంచశీల కాలనీలో రోడ్ నెంబర్ 20.21.25 లో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ సిసి రోడ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ , భరత్ రెడ్డి, విజయవర్ధన్, రెడ్డి, సుభాష్ అగర్వాల్, బసవరాజు, కిరణ్ కుమార్, రాజేందర్ రెడ్డి, సందీప్ రావు, నరేష్ మిట్టల్, రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సర్వేష్ యాదవ్, విష్ణు, వెంకటేష్, జనార్ధన్, చౌదరి, లడ్డు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రోడ్డుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు, కార్పొరేటర్ జితేంద్రనాథ్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జలపతి రెడ్డి



**మల్లాపూర్, నవంబర్ 15 (నినాదం):** మల్లాపూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి సందర్శించారు.అక్కడ ఉన్న రైతుల సమస్యలు తెలుసుకున్నారు. లారీల సమస్య ఉండటంతో ఉన్నతాధికారులకు కాల్ చేసి లారీల సమస్య ఉందని లారీలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరిపెల్లి మల్లయ్య, బండారి రమేష్, సిరిపురం రవీందర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సోమయ్య, పెరుమల రాజేందర్ గౌడ్, రైతులు నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్లాపూర్, నవంబర్ 15 (నినాదం):** మల్లాపూర్ మల్లాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. 40,04,640/- రూపాయల విలువగల 40 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు, 398,000/- రూపాయల విలువ గల 20 సీఎం ఆర్ ఏఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ గౌడ్, మాజీ జెడటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాటిపెల్లి ఆదిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, మైదాస్ శ్రీనివాస్, కాటిపల్లి రాజేందర్, సుతారి రాజేందర్, అయా గ్రామాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

